# విరహగీతం

## యస్సార్ తురగా

సుందరం దంపతులు ఎదురుచూస్తున్న రోజు చేరువయింది. డబ్బు చేతికందేరోజు ఆసన్నమయింది. సుందరం అన్నగారు ఉత్తరం రాశారు. తన వాటాకొచ్చిన ఇరవై వేల రూపాయలు రెండుమూడు రోజుల్లో పంపుతున్నట్టు.

డబ్బు లేదే అనే బాధ పోయి ఎలా వదిలించుకోవాలా? అనే వ్యథ పట్టుకుంది భార్యాభర్తలకు. అదొక సమస్యయి కూర్చుంది. ఈ డబ్బు లాటరీలో రావడంలేదు. సుందరం తల్లిదండ్రులువమటోడ్చి సంపాదించిన ఆస్తి అమ్మగా తమ వాటాకు వస్తున్న డబ్బది.

సుందరం తలలో తిష్టవేసిన సమస్యకు, ఇరుగు పొరుగు వారు పరోక్షంగా పరిష్కారం చూపకపోలేదు. ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి నిద్రపోయేవరకు ఎదురింటిలో కనిపించే వ్యక్తి షోకిలారాయుడు సుబ్బారాయుడు— అతని లేతపచ్చనిరంగు స్కూటరు. అదేం ఆశ్చర్యమోగాని సుబ్బరాయుడ్ని అతగాడి స్కూటర్ని విడివిడిగా చూసే అవకాశం అదృష్టం సుందరానికి కలుగలేదు. అతడ్ని చూడనిరోజు బాధపడనిరోజు వాస్తవానికి లేదనే చెప్పాలి. ముఖ్యంగా అతను నోట్లో కింగ్ సైజు సిగరెట్ పెట్టి కళ్లకు రేబాండ్ గ్లాసులు ధరించి నీట్‌గా టక్ చేసుకొని స్కూటరెక్కి అదొకరకమయిన ఫోజు దంచి సుతారంగా నవ్వి "నమస్కారం సుందరంగారూ" అన్నప్పుడు అతని మాటలతీరు, చూపుల జోరు, హృదయానికి సూటిగా సూదుల్లా తగిలి సుందరాన్ని బాధించేవి. ఇహ ఈ బాధలు సుందరం భరించే స్థితిలో లేడు. తనకుమాత్రం వచ్చిన లోటేమిటి? సంఘంలో పలుకుబడి, ఉద్యోగంలో రాబడి సుబ్బారాయుడికంటే ఎక్కువే. పైగా తన చేతికి ఇరవై వేల రూపాయలు ఏ రోజయినా రావచ్చు. ఇహపోతే సుందరం భార్య భారతి భర్తకు ఏ విషయంలోనూ తీసిపోదు. ఆమె సమస్యలు ఆమెకున్నాయి. ఆమె సమస్య పక్కింటి పార్వతి కొంత పరిష్కరించింది. ఎలాగంటారా? ఈ మధ్య ఆమె మెడనిండా నగలు -బంగారునగలు వేసుకోవడమే కాకుండా, ప్రతి పండక్కి పబ్బానికి ఒక కొత్త పట్టుచీర కొంటూనే ఉంది. నల్లగా గున్న ఏనుగలా ఆమె ఉంటే ఉండవచ్చు. ఆమె శరీరానికి రవంత అందాన్ని ఆకర్షణన్ని ఇవ్వకపోతే పోవచ్చు. అది వేరే విషయం. అన్ని నగలు అంతమంచి చీరలు తనకే ఉంటే ఈ వీధిలోని కళ్లన్నీ తనమీదే ఉండిఉండేవి. పైగా తన భర్త ఉద్యోగం, పార్వతీ భర్తకంటే పెద్దదే. అతను మూడుచేతులా సంపాదించవచ్చు. అది ఎవరిక్కావాలి? హోదా అంతస్తు ఉద్యోగాన్నిబట్టే కదా వస్తుంది. కాబట్టి తన ఆధిక్యతను ఈ అవకాశాన్ని భారతి వదులుకోదలచుకోలేదు. అవసరమైతే సుందరంతో యుద్ధం ప్రకటించదలచుకొంది.

ఉభయులకోరికల్ని మనసులో మభ్యపరచుకున్నారు. సదవకాశం కోసం వేచి ఉన్నారు. ఎట్టి పరిస్థితిల్లోను ఇంటిని రణరంగంగా మార్చదలచుకోలేదు. సుహృద్భావ వాతావరణంలో శాంతియుతంగా, సామరస్యంగా వాళ్ల కోరికల్ని తీర్చుకోవాలనేది వారి కోరిక.

సుందరం రోజుకంటే కాస్త ముందుగా ఆఫీసునుండి ఇంటికి బయలుదేరాడు. దారిలో భారతికోసం పూలు కొన్నాడు. ఆమెకు ఇష్టమైన కలకత్తా మీఠా కిళ్లీ కట్టించాడు. ఉషారుగా ఇంటికొచ్చాడు.

భారతి భర్తకోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూసింది. అతనికిష్టమైన స్వీటు చేసింది. సుందరం ఇంటి ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే ఎదురేగి సుమతీ సావిత్రిలను మరిపిస్తూ సాదరంగా స్వాగతం పలికింది. హృదయాన్ని అతనిముందు తివాచిగా పరిచింది.

ఉప్పొంగిపోయాడు సుందరం, భార్య ఆదరాభిమానాలకు ఆశ్చర్యపోయాడు. భారతికి తన కోరిక చెప్పాలనుకున్నాడు. ఇదే సరైన సమయంగా భావించాడు. తృప్తి తీరగా మనసులో నవ్వుకున్నాడు.

భారతి భర్త వాలకం గమనించింది. అతనిమొహంలో ప్రతిఫలిస్తున్న భావాలు, దరహాసాలు చూసింది. సంబరపడిపోయింది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకుంది. దురదృష్టవశాత్తు పిల్లలు అడ్డు ఉన్నారు. లేకపోతే వెంటనే ఒక అత్యవసర సమావేశం ఏర్పాటు చేసేది. వాళ్ల సమస్యను కూలంకషంగా చర్చించేది. ఒక నిర్ణయానికి ఉన్నపాళంగా వచ్చేది. కానీ పిల్లలు నిద్రపోలేదు. ఇహ వాళ్ల చర్చల్ని వాళ్లు నిద్రపోయేవరకు వాయిదా వేయక తప్పలేదు. విరహగీతం తప్పేట్టు లేదు.

ఆరోజు టైం ఎందుకో గడవడంలేదు. స్లో మోషన్ పిక్చర్‌లాగ నడుస్తూ వుంది. భోజనాలు ముగించారు. దృష్టిని పిల్లలకేసి సారించారు. గోడగడియారంకేసి చూస్తూ కూచున్నారు. ఇద్దరూ మౌనంగా ఉన్నారు. ఆలోచనలతో లోపల సతమతమౌతున్నారు. అక్కడ అసలు విషయం విచిత్రం ఏమిటంటే ఒకరి మనసులోని కోరిక మరొకరికి తెలియదు. తెలుసుకోవాలని వాంఛకూడా లేదు.

భార్యను బుజ్జగించి బుట్టలో వేసుకోవాలనుకున్నాడు సుందరం. వగలు, వలపులు వలకపోసి భర్తను వలలో వేసుకోవాలనుకుంటూ వుంది భారతి.

టైం రాత్రి పదిగంటలయింది. పిల్లలందరూ నిద్రపోయారు. సుందరం భారతి మొహాలు మొహాలు చూసుకున్నారు. చిలిపిగా నవ్వుకున్నారు. ఉత్సాహంగా పడకగదిలోకెళ్లారు. తలుపులు ధయిర్యంగా మూసుకున్నారు. ఏకాంతం ఏకశయ్య అయినా మౌనవ్రతం తప్పలేదు. సంభాషణలు ఎవరు ప్రారంభించాలా? ఎలా ప్రారంభించాలా? అనే సమస్య తలెత్తింది. ఇద్దరిమధ్యా గోడ కట్టింది.

"భారతీ! మా అన్నయ్య పంపించే డబ్బు ఏం చేద్దామనుకుంటున్నావు?" కదిపాడు మెల్లగా.

"అది పెద్ద సమస్యా?" అంది చిలిపిగా కళ్లలో కళ్లుపెట్టి.

"కాదా? అసలే క్షణక్షణానికి విలువలు మారుతున్న ఈ రోజుల్లో డబ్బు విలువకూడా క్షణక్షణానికి పడిపోవడంలేదా? అందుకే ఏదైనా వస్తురూపంలో పడేస్తే క్షేమం, ఆరోగ్యదాయకం. రాణిగారు సెలవిస్తే ఏం కావాలో అదే మేం శిరసావహిస్తాం" అన్నాడు శృంగారం, సాహిత్యం కలబోసి, లాలనగా లలితంగా భారతిని ఒడిలోకి తీసుకుంటూ.

"అబ్బా మీరెంత మేధావులండీ, ఆర్థికశాస్త్రంలో దిట్టనిపించారు" అంది. సుందరం ఆర్థికశాస్త్రంలో పట్టభద్రుడన్న విషయం గుర్తుచేస్తున్నట్లు. అతను పొగడ్తకు ఉప్పొంగిపోయాడు.

"అయితే బంగారం కొంటే దానివిలువ పడిపోతుందని భయం ఉండదుగదా?" మళ్లీ ఆమె అంది సుందరం హృదయాన్ని చిలిపి చూపులతో చిదానందంగా చీల్చుతూ.

సుందరం గొంతులో వెలక్కాయ పడింది. గుండెలో రాయిపడింది.

"అంత బంగారమా? అసలే మానప్రాణాలకు రక్షణలేని ఈ రోజుల్లో" అన్నాడు తేరుకొని శిరోజాల్ని ఆప్యాయంగా నిమురుతూ.

కొంత బంగారం, రెండు పట్టుచీరెలు, మీకు పిల్లలకు మంచి బట్టలు ఇంటికి కొత్త ఫర్నిచరు కొందామండి" అంది భర్తకు శారీరకంగా దగ్గరవుతూ మానసికంగా


ఉదయం భార్యభర్తలు నిద్రలేచారు. కానీ ఒకరి మొహం మరొకరు చూసుకోలేకపోయారు. అపరిచిత వ్యక్తుల్లాగావ్యవహరించారు. రాత్రి చేసుకున్న ఒప్పందంగానీ, సంధి సమాచారంగానీ, గుర్తులేనట్టు మసలు కోసాగారు.

దూరమౌతూ.

భారతంటే అసహ్యం, ఆమె కోరికల పట్ల అలక్ష్యం సుందరంలో కలిగాయి.

"మా తల్లిదండ్రుల కష్టార్జితం ఈ విధంగా తగలెయ్యడం నాకిష్టంలేదు"

"పోనీ బంగారమే కొందాం. మన అవసరాలకు పనికొస్తుంది. రేపు ఆడపిల్లలకు అక్కరకొస్తుంది. ఎప్పటికైనా బంగారం బంగారమేకదా?" అంది కయ్యానికి కాలుదువ్వుతూ భర్త కౌగిలిలోంచి జారిపోతూ.



సుందరానికి బాగా తెలుసు. భారతి పట్టువిడవని విక్రమార్కురాలనీవాదోపవాదాలవలన అట్టే ప్రయోజనం లేదని, ఆమెతో రాజీ పడాలనుకున్నాడు. ఆమె కోరికలతోపాటు తన కోరికల్ని కూడా సాధించుకోవాలనుకున్నాడు.

"నాకొక కోరికుంది"

"ఏమిటది?"

"నాకంటే చిన్న ఉద్యోగులు నాకింద పనిచేసేవారుకూడా ఈ వేళ రేపు స్కూటర్లమీద ఆఫీసులకొస్తుంటే నేనుకాళ్లీడ్చుకుంటూ నడిచిపోలేకపోతున్నాను. నా తలకొట్టేసినట్లు ఫీలవుతూ ఉన్నాను. ఏవిధంగానైనా నా ప్రెస్టేజి, స్టేటస్ కాపాడుకోవాలనుకుంటున్నాను" అన్నాడు సంధి ప్రయత్నానికి నాందిగా.

"అదేకదా నా బాధ, మన ఇంటి చుట్టుపక్కల అమ్మలక్కలు మీకంటే తక్కువ ఉద్యోగస్థుల భార్యలు మనకంటే గొప్ప ఫోజులు కొడ్తూ రోజుకొక నగ, చీర మారుస్తూ ఉంటే నా మనసు బాధపడిపోతూ ఉంది. నన్ను గేలిచేస్తున్నట్లనిపిస్తూ ఉంది" అంది ఆర్తిగా ఆవేశంగా.

"మన ఫ్యామిలీ ప్రెస్టేజికోసం ఒక ఒప్పందానికొద్దాం" అన్నాడు గోముగా.

"ఏమిటది?"

"నేనొక పదివేలు పెట్టి స్కూటర్ కొనుక్కొని నా పరువు ప్రతిష్టలు కాపాడుకుంటాను. అదేవిధంగా పదివేలతో నీక్కావలసిన నగలు పట్టుచీరలను కొనుక్కొని నీ ప్రెస్టేజి కాపాడుకో"

"ఓకే" అంటే "ఓకే" అనుకున్నారు. ఇద్దరి హృదయాలు తేలికయ్యాయి. కోరికలు చెలరేగాయి. ఇద్దరూ కలసి ఒకటయ్యారు. అయిక్యమయ్యారు.

ఉదయం భార్యాభర్తలు నిద్రలేచారు. ఒకరి మొహం మరొకరు చూసుకోలేకపోయారు. అపరిచిత వ్యక్తుల్లాగా వ్యవహరించారు. కారణం తెలియదు. రాత్రి పడకగదిలో చేసుకున్న ఒప్పందంగానీ, సంధి సమచారంగానీ గుర్తు లేనట్లు మసలుకోసాగారు. వాళ్ల మనసులో ఏదో కొరత, మానసికంగా అసంతృప్తి వ్యక్తమౌతూ ఉంది. ఆ విషయం వాళ్లు గమనించకపోలేదు. పిల్లలు మాత్రం ఇవేం పట్టించుకోలేదు. వాళ్ల పనుల్లో వాళ్లు మునిగున్నారు.

తొమ్మిది గంటలయింది. పిల్లలు స్కూలుకెళ్లారు. సుందరానికి ఆఫీసుకు టైమయింది. భోజనానికి కూర్చున్నాడు. భారతి వడ్డిస్తూనే ఉంది. అతను ఏదో తింటున్నాడు. పప్పులో ఉప్పుందా? ఉప్పులో పప్పుందా? అనే విషయం కూడా గ్రహించలేదు. వాస్తవానికి ఆ రోజు భారతి ఉప్పులో పప్పువేసి వండింది. కార్యక్రమమంతా యాంత్రికంగా జరిగిపోతూ ఉంది. ఇద్దరిమధ్యా ఎలాంటి సంభాషణ చోటుచేసుకోలేదు. సుందరం భోజనమయిందనిపించాడు.

సుందరం యధావిధిగా ఆఫీసుకెళ్లాడు. కానీ మనసు మనసులో లేదు. ప్యాడ్ తీసినా ఫైలువిప్పినా రాత్రి సంఘటనలే గుర్తుకొచ్చాయి. సినిమా రీల్‌లాగా కళ్లముందు నిలిచాయి. అసలు తానెందుకు భారతికి లొంగిపోయినట్టు? కోరికల్ని ఎందుకంగీకరించినట్టు? ఆమెకు నగలకు, బట్టలకు వచ్చిన లోటేమిటి? ఇంకా ఆమె ఎందుకు కోరుతున్నట్టు? ఏదో తాను కోరాడు కాబట్టి తానూ కోరుతుందా? తను కోరాడంటే అర్ధముంది. అది తన పిత్రార్జితం. మరి తన ఆస్తిలో ఆమెకేం హక్కుంది? ఆమె తల్లిదండ్రులు తనకిస్తానన్న కట్నం ఇవ్వడంలేదు. పైగా కోతపెట్టారు. మాట తప్పారు. ముగ్గురు బిడ్డల తల్లికి ఇంకా చీరలు, నగల పిచ్చేమిటి? అసలు సిగ్గుండద్దూ? అసలు తన పిచ్చిగానీ, జాతీయ, అంతర్జాతీయ ఒప్పందాలకే దిక్కుమొక్కులేదు. ఇహ పడకటింటి ఒప్పందాలు ఒక లెక్కా? ఏదో పడకగది, అందులోను పాన్పుమీద గొడవెందుకులే అని ఊ అంటే నిజమైనట్టా? తను మోసపోయినట్టా?" ఎంతమాత్రం ఈ ఒప్పందం అమలు జరిగేందుకు వీల్లేదు" అని గొణుక్కున్నాడు, జుట్టు పీక్కున్నాడు స్వగతం చెప్పుకున్నాడు.

ఈ నిర్ణయం ఉద్రిక్తతను తగ్గించింది. ఉత్సాహాన్నిచ్చింది. సుందరంలో పెద్ద మార్పొచ్చింది. స్టంటు సినిమాలోని హీరో ఫోజు పెట్టాడు.

భారతి ఇంటి పనులన్నీ ముగించింది. కాస్త విశ్రాంతిగా భోజనానికి కూచుంది. కానీ అన్నం తినబుద్ధికాలేదు. రాత్రి పడకగదిలో జరిగిన మీమాంసలు, ఒప్పందాలు గుర్తుకొచ్చాయి. దుఃఖం ముంచుకొచ్చింది. ఆత్మవంచన చేసుకున్నట్టు ఫీలయింది. భర్త మాయమాటలకు



తాగుతా

"అంతంత మీసాల్తో కాఫీ యేం తాగుతారు సార్?" గుర్నాధాన్ని అడిగాడు సర్వర్.

"నిజమేనోయ్. మీసాల్తో కాఫీ తాగటం కష్టమే. అందుకే నేను నోటితోనే తాగుతా" నింపాదిగా చెప్పాడు గుర్నాధం.

—లకనం (కాకినాడ)

లొంగిపోయింది. అతను చెప్పినదానికల్లా 'ఊ'కొట్టింది. ఎంత పొరపాటు చేసింది. సైకిలు నడపడానికి చేతకాని వ్యక్తికి స్కూటర్ కావాలా? ఉన్న డబ్బంతా పోసి ఇనుము కొనుక్కొంటే రేపు తనూ తన పిల్లలేమైపోవాలి? స్కూటరుకు పెట్రోలు పోస్తాడా? పిల్లల్ని పోషిస్తాడా? ఈయన స్కూటరుకొన్నాడని జీతమేమైనా పెరుగుతుందా? ఈ తలకాయలేని మనిషి తనకెక్కడ దొరికాడో? ఏది ఏమైనా అతను ఐరావతాన్ని కొనడానికి వీల్లేదు అని గట్టిగా అరిచింది. కోపం కొద్దీ భోజనం మీదకు దాడిచేసింది.

సాయంత్రం ఐదుగంటలయింది. సుందరం విధిలేక ఇంటిముఖం పట్టాడు. భారతి భర్తకోసం ఎదురుచూస్తూ ఉంది. చూడగానే విలాసంగా నవ్వింది. సుందరం మొహం కడుక్కున్నాడు. బట్టలుమార్చుకున్నాడు. వెళ్లి సోఫాలో కూలబడ్డాడు. అరటికాయ బజ్జీలంటే అతనికిష్టం. వేడివేడిగా చేసుకొచ్చి టీపాయ్‌మీద పెట్టింది భారతి. సుందరానికి ప్రాణం లేసొచ్చింది.

"నీ చేతులు వల్లని వెన్నెలరాత్రులు, నీ అధరాలు అమృతకలశాలు, నీ చూపులు మన్మధ తూపులు. ఆహా ఏ విధంగా చూసినా... నీకు నువ్వే సాటి" అన్నాడు భావ కవిత్వం చెప్పాడు. భార్యమైకంలో పడ్డాడు.

"ఇహ మీ వచ్చిరాని కవిత్వం కట్టిపెట్టి అసలు విషయం చెప్పండి" అంది సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ. ఆమె బుగ్గలు సిగ్గుతో ఎర్రబడ్డాయి.

"బజ్జీలు ఎంత బాగున్నాయో నీ బుగ్గల్లాగ" అంటూ భార్య బుగ్గల్ని పట్టుకున్నాడు సరసంగా. ఆమె బుగ్గలు ఇంకా చిత్రంగా ఎర్రబడ్డాయి.

"చాల్లెండి మీ సరసం వేళాపాళా లేదా ఏమిటి?" అంటూ సుతారంగా మూతి తిప్పుకుంటూ లోనికెళ్లింది.

సుందరం, భారతికి అనుమానం పొడసూపింది. ఒకరినొకరు అనుమానించుకోసాగారు. జీవితరంగంలో ఆలుమగలు అనే విషయాన్ని మరచిపోయారు. చదరంగం

రిజర్వేషన్లు

Kumili





### జవాబు

"మీ అమ్మాయిని శుభ్రంగా మా అబ్బాయికే చేసుకుంటాము. అయితే ఓ మాట. పెట్టుం పోతలుగా టీవీ, ఫ్రిజ్, కెమెరా, స్కూటర్, సోఫా యిస్తేవాటి" ఇంత ముఖమేసుకుని అడిగింది అలివేలు.

"చాలా సంతోషం. అవన్నీ కొన్నాక మీకు తెలియపరుస్తాం. అప్పటికి మా అమ్మాయికి పెళ్లికాకపోతే మీ అబ్బాయికే చేసుకుందురుగాని" ఛలోక్తిగా పెళ్లిరమ్మని చెప్పింది రాజామణి.

కె.సి.శేఖర్ (హైదరాబాద్)

ఆడే ప్రత్యర్థుల్లాగ వ్యవహరించసాగారు. భారతి కాఫీ తీసుకొచ్చింది. పిల్లలంతా ఒక్కసారి వచ్చారు కూడబలుక్కొని వచ్చినట్టు. అల్లరి మొదలైంది. ఇల్లంతా సందడిగాఉంది. సుందరం పేపరులో తలదూర్చాడు. ఆ రోజు దినపత్రికలోని హెడ్‌లైన్స్ సుందరాన్ని ఆకట్టుకున్నాయి. యుద్ధమేఘాలు, పార్టీ ఫిరాయింపులు రాజకీయ ఎత్తులు నిర్యుద్ధసంధి. ఒప్పందాలు, దొంగతనాలు, దోపిడీలు, ప్రమాదాలు లాంటి హెడ్‌లైన్స్ చదువుకున్నాడు. మనసులో నవ్వుకున్నాడు. పేపర్ని ఉషారుగా విసిరేసాడు. ఉత్సాహంగా ఈలవేసుకుంటూ పచార్లు చేస్తున్నాడు.

భారతి రాకెట్ స్పీడులో వంట చేస్తూ ఉంది. అవకాశం దొరికినప్పుడల్లా సుందరాన్ని చూపులతో పొడుస్తూ ఉంది. చిలిపి చేష్టలతో రెచ్చకొడుతూ ఉంది. రాత్రికి ఆడబోయే నాటకంలో తమ పాత్రల్ని ఎన్నుకున్నారు. రిహార్సలు చేస్తున్నారు. తమ నటనా కౌశల్యాన్ని ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారు. తెర ఎప్పుడు తొలుగుతుందా... అని ఆత్రుతలో ఉన్నారు.

సుందరం భోజనంచేసాడు. పడక గదిలోకి వెళ్లాడు. పరుండించి పుస్తకంలో మునిగిపోయాడు. తలుపు చప్పుడైంది. తలెత్తి తేరుకొని చూసాడు. ఒక్క క్షణం నిరుత్తరుడైపోయాడు. తన కళ్లనే తాను నమ్మలేకపోయాడు. రంభా ఊర్వశి తలదన్నే రమణీ నిమ్మతె ఎవరీమె?" అని గొణుక్కున్నాడు. గుర్తున్నంతవరకు పొడుకున్నాడు. భారతి అందగత్తె అని ఏనాడు తను తలపోయలేదు. చిన్నవయసులో పెళ్లయింది. ఒంపుసొంపులు అందచందాలు తను అంతగా పట్టించుకోలేదు. యవ్వనపు పొంగుల్లో తనకు పట్టించుకోవాల్సినంత ఓపిక లేకపోయింది. ఏ కోణంలోంచి చూసినా భారతి అందాలరాసనుకున్నాడు. సిగ్గు సింగారంతో ఆమె నిగ్గుతేలింది. హొయలు వలపులు కలబోసింది. పెళ్లికూతురులా వచ్చింది. సుందరం పక్కకూచుంది. తపీమని లేచి కూచున్నాడు. అతనిలో పదేళ్లనాటి ఉద్రేకం, ఉషారు ఉప్పెనలా పొంగుకొచ్చాయి. వయసు అదుపుచేసింది. లాలనగా భారతిని దగ్గరకు తీసుకున్నాడు. పెదాల్ని సున్నితంగా స్పృశించాడు.

"ఏవండీ" అంది మృదుమధురంగా.

"ఆ" పలికాడు పరవశంగా.

"వేకువజామునుండి నా మనస్సేమీ బాగోలేదండి"

"ఎందుకని?"

"పీడ కలొచ్చిందండీ"

"అంటే?"

"అదేనండి మీరు స్కూటరుకొన్నారు. నడుపుతున్నారు. అందరికళ్లు మీమీదే ఉన్నాయి. మహావేగంగా చాకచక్యంగా నడుపుతున్నారు."

"మంచిదేగా" అన్నాడు ద్విగుణీకృత ఉత్సాహంగా భారతిని బాహుబంధాల్లో బంధిస్తూ.

"ఇంతలో వెనకనుండి ఏనుగలాంటి లారీ ఒకటి వచ్చి..."

"వచ్చి?" అడిగాడు అదిరిపోయి ఆత్రుతగా. అనాలోచితంగా, అప్రయత్నంగా భార్యను బాహువుల్లోంచి వదిలేశాడు.

"గుద్దిందండీ.." అంది. ఆమె కంఠం రుద్ధమైంది. కన్నులు చెమ్మగిల్లాయి. సుందరం ఒక్క క్షణం వణికిపోయాడు. తల్లడిల్లిపోయాడు. ఇది నిజమా భారతి అల్లిన కట్టుకథా? ఈ మధ్య ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నమాట నిజమే. ఆలోచనలో పడ్డాడు.

"భారతీ పై డియర్ బాధపడకు. ఎక్కడయినా కలలో జరిగినవి ఇలలో జరుగుతాయా? నాకు రాత్రి సరిగ్గా అలాంటి కలే వచ్చింది. నేను సీరియస్‌గా తీసుకున్నానా? నీ కసలు చెప్పానా?" అన్నాడు తేరుకొని ఓదార్పుతో.

"మీ కలేమిటి?"

"చెప్పి నీ కుసుమ కోమలమయిన మనసుని గాయపరచడం నాకిష్టంలేదు"

"చెప్పండి ఫర్వాలేదు" అంటూ ముద్దుచేసింది, బలవంతం పెట్టింది.

"మనింట్లో దొంగలుపడ్డారు. నగా నట్రతోపాటు నిన్నుకూడా ఎత్తుకుపోయారు. దొంగవెధవలు." అన్నాడు బరువెక్కిన హృదయంతో సతమతమవుతూ.

"మీరు చూస్తూ ఊరుకున్నారా? మీరేం మగవారండీ?" అంది నిష్ఠూరంగా నిలేసి.

"ఊరుకుంటానా? నిన్నుమాత్రం వాళ్లబారినుండి కాపాడుకున్నాను. కానీ మిగతావి పోగొట్టుకున్నాను..."

భారతి మనసు చివుక్కుమంది. అనుమానమేసింది. "ఇది నిజమా? లేక తనువేసిన ఎత్తుకు పై ఎత్తా? ఈ రోజుల్లో దొంగతనాలు దోపిడీలు సర్వసాధారణమే, పేపర్లో వార్తలన్నీ వీటికి సంబంధించినవే.

సాయంత్రంనుండి ఉరకలు వేసిన ఉద్రేకం ఇట్టే చల్లారిపోయింది. ఇద్దరూ నీరుకారిపోయారు. మంచానికి చెరొకవైపుముఖాలు పెట్టి పడుకున్నారు. మానసికంగా కుంగిపోయారు. అనిర్వచనీయమైన ఆవేదన, ఆరాటం వాళ్లనుఆవరించాయి. ఎవరి ఆలోచనల్లో వారున్నారు. నిద్రాదేవి ఒడిలో వాలిపోయారు. ఎప్పుడు నిద్రపట్టిందోవాళ్లకు అసలు తెలియదు.

కాలింగ్ బెల్ గీపెడ్తూ వుంది. టైం ఆరున్నరయింది. లేచి గబగబా వెళ్లి తలుపుతీసింది, తన బావగారు కుబేరుడిలా ప్రత్యక్షమై ఉన్నాడు.

"రండి బావగారు, అక్కయ్య కులాసేనా?" అడిగింది బావగారైన శ్యామలరావును.

"ఆ ఏడీ వంటోడు? ఇంకా నిద్ర లేవలేదా?" అడిగాడు శ్యామలరావు తమ్ముడ్ని గురించి.

"ఏమండోయ్ మీ అన్నయ్యగారొచ్చారు" అంది భర్తను హెచ్చరిస్తున్నట్టు. సుందరం తపీమని లేచినిలబడ్డాడు. నిద్రమత్తు వదిలిపోయింది. అన్నయ్య అంటే తగనిభయం, ఎనలేని గౌరవం. అన్నయ్య డబ్బు పంపుతున్నట్టు లెటర్ రాసి స్వయంగా ఎందుకు తీసుకొచ్చాడు! అని ఆశ్చర్యపడ్డాడు.

"వదిన కులాసాయేనా అన్నయ్యా?"

"ఆహా, పిల్లలెక్కడ?"


"నిద్రపోతున్నారు"

"ఇంకానిద్రపోతున్నారా? భారతి, వీడి పాడలవాట్లన్నీ వాళ్లకు చేస్తున్నావా?"

"నేను చేసేదేముంది బావగారూ ఆ తండ్రి బిడ్డలేకదా?"

"మహా ఈమెగారు సూర్యోదయానికంతా లేచేటట్టు

పరుగు



గొణుక్కున్నాడు సుందరం. శ్యామలరావుకు సుందరం అన్నా పిల్లలన్నా మహా ఇష్టం. ఆయనకు పిల్లలు లేరు. పిల్లలు నిద్ర లేచారు. "పెద్దనాన్న గారొచ్చా రు" అంటూ సంబరంగా చుట్టుముట్టారు. శ్యామలరావు సంతోషం అంతా ఇంతా కాదు. పిల్లలకోసం తెచ్చిన స్వీట్సు బట్టలు వాళ్ల చేతుల్లో పెట్టాడు. పిల్లలు సంతోషపడిపోయారు.గదిలోకి పరుగుతీశారు. సుందరం భారతీ ఆవురావురుమంటూ చూస్తున్నారు. మా సంగతేం చేశారు అన్నట్టు. శ్యామలరావు స్థిమితపడ్డాడు. సోఫాలో కూచున్నాడు. భారతి మంచి కాఫీ తెచ్చి ఇచ్చింది. తాగి శ్యామలరావు పేపర్లో మునిగిపోయాడు.

సుందరానికి భారతికి ఏం పాలుపోవడంలేదు. అసలు శ్యామలరావు ఉలకడంలేదు. పలకడంలేదు. వాళ్లకు సహనం నశించిపోయింది. కానీ అతన్ని అడిగే ధయిర్యం లేదు. భారతికి చిరాకనిపించింది. చివరకు నడుంకట్టింది.

"బావగారూ అక్కయ్యకు నగలేమైనా తీశారా?" అడిగింది చిరునవ్వును చిలికిస్తూ.

"అంతకంటే మనకు ముఖ్యమైనవి ఇంకేమీ లేవంటావా?" అడిగాడు చిరాగ్గా.

"అట్లా గడ్డి పెట్టు దానికి" అని అనుకున్నాడు మనసులో సుందరం సంబరంగా.

"ఒరే వంటి అన్నట్టు మరిచాను ఇలారా"

"ఏమిటన్నయ్యా?" పరుగెత్తుకుంటూ వచ్చాడు దగ్గరకు.

"ఇవిగో ఇటు చూడూ" అంటూ మూడు పేపర్లు తీశాడు హేండుబ్యాగ్‌లోంచి శ్యామలరావు. ఏమిటా అవి అని సుందరం భారతీ ఆత్రుతగా చూస్తున్నారు.

"మూడు వంటే పొలం అమ్మగా నలభైవేలొచ్చాయి. ఆ విషయం మీకు తెలిసిందే. ఇహపోతే నీ చదువుకు పెళ్లికి చేసిన బాకీ పదివేలు తీర్చేసా నీ వాటాలోంచి. ఇహ మిగిలిన ముప్పై వేలలో నీకు పదివేలు, నాకు ఇరవై వేలు రావాలి అంతేనా?"

"అంతే అన్నయ్యా" నసిగాడు సుందరం. భారతి తేలిగ్గా గాలిపీల్చింది.

"ఇదేమిటిరా వంటీ?"

"మూడు కాగితాలు" మెల్లగా అన్నాడు సుందరం.

"మామూలు కాగితాలు కావురా వంటి, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు"

"ఎందుకూ?" అడిగారు భార్యభర్తలుముక్తకంఠంతో.

"ఎందుకేమిటి? మీ చేతుల్లో కత్తెరుంది. మీ చేతుల్లో డబ్బు పెడితే ఇంకేమైనా వుందా? సాయంత్రానికి ఖర్చు పెట్టెయ్యరూ? అందుకని నేనూ మీ వదినా బాగా ఆలోచించి వంటి వింటున్నావా!" 'గదిమాడు శ్యామలరావు.

"వింటున్నాం అన్నయ్యా" అన్నాడు ఎగిరిపడి.

"ఆలోచించి ఇద్దరాడపిల్లల పెళ్లిళ్లకోసం చెరోపదివేలు, అబ్బాయి చదువులకోసం పదివేలు ఆరేళ్ల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొన్నాం. ఆరేళ్లయ్యాక రెట్టింపవుతుంది. తెలిసిందా. ఇవిగో జాగ్రత్త చేసుకోండి" వాళ్ల చేతుల్లో మూడు సర్టిఫికేట్లుంచాడు. సుందరం భారతి చేతులు వణికాయి. దుఃఖం పెల్లుబికింది. శిలా ప్రతిమలైపోయారు.



అద్దు

"ప్రేమకు ఆకలి, దప్పి, బీదా గొప్పా, భాషాగీషా ఏవీ అడ్డురావు చెలీ" వోణీకుట్టిని దగ్గరకు లాక్కుంటూ చెప్పాడు రమేష్.

"కానీ వేళాపాళా అడ్డంవొస్తాయి రమేష్" దూరంగా జరుగుతూ పార్కులో చెప్పింది.

కె.పి.శేఖర్ (హైదరాబాద్)

"వంటీ ఎలాగుంది మా అయిడియా?" అడిగాడు శ్యామలరావు దబాయించినట్టు.

"బ్ర..హ్మాం...డం... అన్నయ్యా" అన్నాడు సుందరం విధిలేక స్కూటర్‌ని మరచిపోలేక.

"నా మొహంలాగుంది" అని గొణుక్కుంది, విసుక్కుంది భారతి బాధగా.

*

